# ఈ నీరు తాగెదెట్లా?



**టీ మీడియా ఆగస్టు 13 , కొత్తగూడెం :** కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయం, వారి సంక్షేమం కోసం ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామని చెప్పే సింగరేణి యాజమాన్యం కార్మికులు, వారి కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించలేక పోతుందా అంటే అవుననే సమాధానం వస్తుంది. ఇక్కడ ఇండ్లలో ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్ గాని, ఇతర వాటర్ ఫిల్టర్ లను గాని వాడరు కార్మికులు. ఎందుకంటే సింగరేణి యాజమాన్యం తమకోసం స్వచ్ఛమైన నీటిని ఇస్తుందని వారికి ఉన్న నమ్మకం. కానీ ఆ నమ్మకం సన్నగిల్లుతుంది. సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలో రుద్రంపూర్ ఫిల్టర్ బెడ్ నుండి కార్మిక ప్రాంతాలైన రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ ప్రాంతాల్లో నివాసముండే కార్మికులు, అధికారుల ఇళ్లకు నీటిని సరఫరా చేస్తుంటారు.

ఇటీవల నీటిని టీడీఎస్ పరికరం ద్వారా

మిగతా 3లో

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 9
సంచిక : 18
పేజీలు : 3

గురువారం, ఆగస్టు14, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## అన్ని స్థానాలు గెలవాలి

**• స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం పాల్గొన్న రాయల నాగేశ్వరరావు**

**టీ మీడియా ఆగస్టు 13 పాలేరు ప్రతినిధి** :నేలకొండపల్లి మండలంలోని కాంగ్రెస్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి వ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ గారితో పాటు పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 9 మంది శాసనసభ కు ఎన్నికయ్యారన్నారు,ఖమ్మం జిల్లాకు రాష్ట్ర మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని పేర్కొన్నారు..మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వందకు వంద శాతం అన్ని గ్రామాలు గెలవాలన్నారు..రాహుల్ గాంధీ పాదయాత్ర లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని ప్రయత్నం చేసామని,కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు,పార్టీ నిర్ణయం ప్రకారం రిజర్వేషన్లు ఉంటాయని,పాలేరు లో కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకత్వం ఉందన్నారు..ఇంకా 500 మందికి అనేక పదవులు త్వరలో రాబోతున్నాయి,పది సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి పాలించింది..18 నెలల కాంగ్రెస్ పాలనలో

మిగతా 2లో





# అప్రమత్తంగా ఉండాలి

## వర్షాల పట్ల ప్రజలకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచన

**• ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం**

**• కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్**

**టీ మీడియా ఆగస్టు 13 పాలేరు ప్రతినిధి** :రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఆజ్మీరతండా శివారు, రాకాసితండా సమీపంలోని ఆకేరు నది పై నిర్మించిన అక్విడెక్ట్ బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భారీ వర్షాలకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి, అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా లోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ జిల్లాలు వరంగల్, మహబూబాబాద్ లోని అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు కలెక్టర్ స్పష్టంగా తెలిపారు.వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



## సంతోష వాతావరణం కల్పించడం బాధ్యత

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**టి మీడియా, ఆగస్టు 13,పినపాక ప్రతినిధి:**విద్యార్థులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండే వాతావరణం కల్పించడం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం బూర్గంపాడు మండలం లోని తెలంగాణ గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల మరియు వసతి గృహమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వస్తే గృహంలో గదులు తనిఖీ చేసి, గదుల పరిశుభ్రత, గాలి ప్రసరణ, త్రాగునీటి సదుపాయాలు, విద్యుత్ సదుపాయాలు వంటి మౌలిక వసతులు పరిశీలించారు. అనంతరం వంటగది, భోజనశాల, మరుగుదొడ్లు పరిశీలించి వాటి పరిశుభ్రతను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినిలతో మమేకమై మాట్లాడుతూ మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? వంటి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.భోజనశాలలో విద్యార్థులకు వడ్డించటానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన సరఫరా విధానం, పరిశుభ్రత ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. భోజనం సరఫరాలో లోపాలు లేకుండా చూడాలని, పోషక విలువలతో కూడిన ఆహారమే అందించాలని వంట సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినిలకు నాణ్యమైన విద్యతోపాటు సరైన సదుపాయాలు శుభ్రమైన వసతి, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం ద్వారా మాత్రమే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించగలరని అన్నారు.అలాగే పాఠశాల ప్రాంగణంలో మునగ, కరివేపాకు, నిమ్మ గడ్డి వంటి ఉపయోగకరమైన మొక్కలను నాటించి, వాటిని విద్యార్థినులు స్వయంగా సంరక్షించేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జవాన్‌కు నివాళి

**సైనిక లాంఛనాలతో జవాన్ అనిల్ అంత్యక్రియలు హాజరైన ఇల్లందు, వైరా ఎమ్మెల్యేలు**



**టీ మీడియా,ఆగస్టు 13, సింగరేణి (కారేపల్లి) :** జమ్ము కశ్మీర్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన బానోత్ అనిల్‌కుమార్ (30) కు జనం ఘన నివాళ్లు అర్పించారు. బుధవారం అనిల్‌కుమార్ మృతదేహాన్ని విజయవాడ వరకు ప్రత్యేక విమానంలో తీసుకవచ్చి అక్కడి నుండి సైనిక వాహనంలో అనిల్‌కుమార్ స్వగ్రామం కారేపల్లి మండలం సూర్యతండాకు తీసుకవచ్చారు. దారి పోడవునా అనిల్ కుమార్ మృతదేహానికి పూలు చల్లుతూ జనం నివాళ్లు అర్పిస్తూ జై జవాన్ అంటూ నినాదాలు చేశారు.

**యువత మోటర్ సైకిల్ ర్యాలీ**

చిన్నతనంలో దేశం కోసం సరిహద్దులో కాపలా కాస్తు ప్రమాదంలో అసువులు బాసిన బానోత్

మిగతా 3లో





# ఎక్కడి వేసిన చెత్త అక్కడే

**టీ మీడియా ఆగస్టు 13 ,కొత్తగూడెం:**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పారిశుధ్య నిర్వహణ గాడి తప్పుతోంది. చెత్త రహిత ఏరియాగా తీర్చిదిద్దాల్సింది పోయి ఎక్కడ చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. నిత్యం పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నప్పటికీ కేవలం అధికారులు ఉండే ఎన్ సి, ఏ టైపు, బీ టైపు క్వార్టర్స్ వరకే పనులు చేస్తున్నారని, కార్మిక ప్రాంతాల్లో పరిశుధ్యం పూర్తిగా లోపించింది. చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన ట్రాక్టర్, రిక్షాలు ఉన్నప్పటికీ వాడక పోవడంపై కార్మికులు ప్రశ్నిస్తున్నారు. అన్నీ ఉన్నా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వినియోగించేలా చర్యలు తీసుకుపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అసలే వర్షాకాలం.. ఆపై డెంగీ, మలేరియా వ్యాధుల విజృంభణ. ఇప్పటికే చిన్న పిల్లలు జ్వరాల బారిన పడుతున్నారు. చెత్త దుర్గంధంతో జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమల నివారణ కోసం ఏరియాలో కనీసం ఫాగింగ్ కూడా నిర్వహించడం లేదు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ఎప్పటి చెత్త అప్పుడే తొలగించే విధంగా కార్యాచరణ చేపడితే బాగుంటుందని కార్మికులు కోరుతున్నారు.

## కోర్టు వాయిదాలకు గైర్హాజరు -ఇద్దరికి రిమాండ్

**టీ మీడియా ఆగస్టు 13 ,కొత్తగూడెం :**



కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నిందితులను సుజాతనగర్ పోలీసులు అరెస్టు చేశారు. సుజాతనగర్ మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన జరుపుల బిక్కులాల్, లక్ష్మణ్ 2018 నాటి ఓ కేసులో నిందితులుగా ఉన్నారు.ఆ కేసులో కొత్తగూడెం సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీచేశారు. అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నిందితులను ఎస్సై ఎం రమాదేవి మంగళవారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఇద్దరిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు.



## జిల్లా పశు వైద్యుల సంఘం అధ్యక్షుడిగా అనంతుల హరీశ్

**టీ మీడియా ఆగస్టు 13 ,ఖమ్మం:**
ఖమ్మం జిల్లా పశు వైద్యుల సంఘం అధ్యక్షుడిగా డాక్టర్ అనంతుల హరీశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయన మూడోసారి జిల్లా పశు వైద్యుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఖమ్మం నగరంలోని జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మానుకొండ రాకేశ్ కుమార్, కోశాధికారిగా డాక్టర్ రఘుపతి, ఈసీ సభ్యులుగా పశు వైద్యులు ఉషశ్రీ, శశిదీప్, జానీ, కృష్ణారెడ్డి, సృజన ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.ప్రదీప్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశు వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎం.రమేశ్ బాబు, మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఉపేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు అశోక్, సుబ్బారావు, రాంజీ, బోనస్, సమీరా, స్వాతి, లత, ఇతర మండలాల చెందిన పశువైద్యులు పాల్గొన్నారు.

## అన్ని స్థానాలు గెలవాలి (మొదటిపేజీ తరువాయి)

ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూభారతి చట్టం తీసుకొచ్చి రైతుల సమస్యలు తీర్చాడని అన్నారు,చిన్న చిన్న విభేదాలు ఉన్న పార్టీ లో పదవులు లేకపోయినా అందరూ కలిసి పని చేయాలి..అధికారం ముఖ్యం కాదు ప్రజల కోసం మనం పని చేయాలి..పార్టీ ఎవర్ని నిలబెట్టిన గెలిపించుకోవాలి.పని చేసుకుంటూ పోతే పదవులు అవే వస్తాయన్నారు.

# ఇరిగేషన రెవిన్యూ అధికారులదే బాధ్యత



● **బొబ్బిలి భరత్ చంద్ర**
**టీ మీడియా, ఆగస్టు 13 ,పాలేరు ప్రతినిధి:**
తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామపంచాయతీలో హస్నాబాద్ నుండి సుబ్లేడు వెళ్లే దారిలో గల ముత్యాలమ్మ కుంట. మూడేళ్ల నుండి అధికారుల నిర్లక్ష్యం వల్ల కుంట నీడి నీళ్లు రోడ్డుమీదిగా పోవడం జరుగుతుంది దాని వలన కట్ట తెగిపోవడానికి కారణమవుతుందని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని హస్నాబాద్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర ఆరోపించారు గత మూడు సంవత్సరాల నుండి ఇరిగేషన్ మరియు రెవిన్యూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఈ సమస్యకు పరిష్కారం చూపడంలో బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు తూము నుండి నీళ్లు వెళ్ళిపోకుండా మొత్తం కాలువలను పక్కన రైతులు తమ పొలాల్లో కలుపుకున్నారని అదేవిధంగా అలుగు ప్రాంతంలో అలుగు నుండి నీళ్లు వెళ్ళకుండా పక్కన రైతు మట్టి ఎత్తు పోసి పూడ్చడం జరిగిందని అందువల్లనే అలుగు నుండి ఎప్పటికప్పుడు నీళ్లు వెళ్లిపోకుండా కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో హడావుడి చేయటం తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలో ఇరిగేషన్ మరియు రెవిన్యూ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఒకవేళ కట్ట తెగిపోతే ఇరిగేషన్ మరియు రెవిన్యూ అధికారుల సొంత డబ్బులతో మరమ్మతులు చేయించాల్సి ఉంటుందని హెచ్చరించారుగంజాయి మత్తులో హల్చల్ టీ మీడియా, ఆగస్టు 13 ఖమ్మం: ఖమ్మం జిల్లా లో గోపాలపురం లో గంజాయి మత్తులో కొందరు పోకిరిలు రెచ్చిపోయారు,రోడ్డుపై వెళ్తున్న వాహనాలను ఆపి వాహనదారులను భయభ్రాతులను గురి చేసి వీరంగం సృష్టించారు. రోడ్డు పక్కన ఉన్న దుకాణాలపై దాడి చేసి హల్ చల్ చేసారు. అల్లరి ముకలు కిరణం షాపు టూ విలర్స్ పై పెట్రోల్ పోసి తాగలబెట్టడంతో దుకాణదారులు అడ్డుకొంగ వారిపై దాడికి దిగారు. ఈ దాడుల్లో ముగ్గురికి గాయాలయ్యాయి. గంజాయి మత్తులో ఇదే అల్లరి ముకలు దాడికి పాల్పడినట్టు బాధితులు చెపుతున్నారు. గతంలో చర్యలు తీసుకుంటే ఇప్పుడు ఈ పరిస్థితి ఉండేది కాదని, ఇప్పటికైనా పోలీసులు కఠినంగా వ్యవహారిచాలని తమను గంజాయి బ్యాచ్ నుండి కాపాడాలని స్థానికులు వేడుకుంటున్నారు.



## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

● **అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**టీ మీడియా, ఆగస్టు 13 ,ఏన్కూరు**
: పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం ఏన్కూరు, తల్లాడ మండలాల తహసిల్దార్ కార్యాలయాలు, ఏన్కూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో డైనింగ్ హాలు, కిచెన్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలని, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా తహసీల్దార్లు సిహెచ్. శేషగిరిరావు, వి. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## రైతులకు సరిపడ యూరియా ఇవ్వాలి

● **రైతుసంఘం, రైతుల ఆధ్వర్యంలో ధర్నా**
**టీ మీడియా ఆగస్టు 13 కామేపల్లి:** రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని రైతు సంఘం ఆధ్వర్యంలో కామేపల్లి మండల వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సమస్యలను పరిష్కరించాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వ్యవసాయ శాఖ మండల అధికారి తారా దేవికి, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ కు వినతి పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి. కృష్ణ మాట్లాడుతూ రైతులు యురియా కొరకు రైతులు సొసైటీ ల దగ్గరకు వెళ్ళగా పాస్ పుస్తకాలు ఆధార్ కార్డులు తీసుకురండి ఓటీపీలు రావాలి తమ్ములు వేయాలి అని నిబంధనలు పెట్టి రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం సంబందిత అధికారులు వెంటనే స్పందించి రైతులకు సరిపడా యురియాను అందుబాటులో ఉంచాలని లేని యెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.నిబంధనలను ఎత్తివేసి రైతులకు సరిపడ యురియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బాదావత్. శ్రీనివాస్, రైతు సంఘండల అద్యక్ష కార్యదర్శులు బాల.కృష్ణ, సకినాల. శ్రీనివాస్ బావుసింగ్,దుగ్గి.అనంతరాములు,ఎట్టి.రాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






## రక్షణ కల్పించాలని పోలీసులకు వినతి

**టీ మీడియా ఆగస్టు 13 ,కామేపల్లి :** తమపై హత్యాయత్నానికి కుట్ర పన్నుతున్న వ్యక్తుల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ బుధవారం కామేపల్లి పోలీస్ స్టేషన్‌లో మద్దులపల్లి గ్రామానికి చెందిన సామ మోహన్ రెడ్డి ఫిర్యాదు అందజేశారు. తనతో పాటు నూకల ఉపేందర్‌ను హత్య చేయించేందుకు మద్దులపల్లి గ్రామానికే చెందిన గడబోయిన హరీశ్ మహబూబాబాద్ లోని ఓ ముఠాతో సుఫారీ కుదిరించుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. అందుకుగాను రూ.4 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని, రూ.లక్ష ముందస్తుగా చెల్లించినట్లుగా మాట్లాడిన ఫోన్ సంభాషణ రికార్డును పోలీసులకు వినిపించాడు. ఈ విషయమై స్థానిక సీఐ, ఏసీపీ, సీపీలను కలిసి తమకు హరీశ్ నుండి ప్రాణహాని ఉన్నందున రక్షణ కల్పించాలని కోరుతున్నట్లు తెలిపాడు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు ఉన్నారు.

## సమస్యలపై ఏఐఎస్ఎఫ్ పోరాటాలు

**టీ మీడియా,ఆగస్టు13,సింగరేణి(కారేపల్లి) :**




విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా నాయకులు సాయి, ఆకాశ్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ అవిర్భవ దినోత్సవం సందర్భంగా బుధవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని వారు అవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 90 ఏండ్ల ఏఐఎస్ఎఫ్ ఉద్యమ చరిత్రలో అనేక చరిత్రాత్మక పోరాటాలు నెరిపి విద్యరంగ పరిరక్షణకు పాటుపడిరదన్నారు. విద్యాలయాల్లో మతోన్మాద విధానాలను ఎండగడుతూ శాస్త్రీయ విద్యకు పోరాడుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్య కాషాయాకీరణ పై విద్యార్థులను చ్కెతన్యం చేసి శాస్త్రీయ దృక్పదం వైపు నడిపించటానికి ఉద్యమిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కిరణ్, మహేష్, సాత్విక, నరేందర్, ఉమామహేశ్వరి, గోపి, నిహారిక పాల్గొన్నారు.

## రహదారి సమస్యను కమిషన్ దృష్టికి

**టి మీడియా, ఆగస్టు 13 ,కామేపల్లి:**



మండలంలోని గిరిజన ప్రాంత ఏజెన్సీ అడవి మద్దులపల్లి గ్రామంలో ప్రభుత్వ రికార్డులో పాత ఊరు గొలుసు డొంక సుమారు వెయ్యి ఎకరాలు పంట చేనులకు వెళ్లే రహదారి ఇరువైపులా సుమారు 30 మంది రైతులు పంట సాగు చేయడం వలన పూర్తిస్థాయిలో అక్రమణకు గురైందని మద్దులపల్లి గ్రామానికి చెందిన యువకులు హైదరాబాద్ లో జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కలిసి ఆయన దృష్టికి బుధవారం తీసుకెళ్లారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ ఆధ్వర్యంలో యువకులు కలిసి మద్దులపల్లి గ్రామంలోని సంగారెడ్డి ఇంటి వద్ద నుండి పాత ఊరు డొంక రహదారి చాకలి కుంట మీదుగా ఉన్న ఈ రహదారికి 60 ఏళ్ల చరిత్ర ఉందని దాన్ని కాపాడాలని హుస్సేన్ నాయక్ కు ఫిర్యాదు చేశారు స్పందించిన ఆయన వెంటనే జిల్లా కలెక్టర్ కు తెలిపారని సమస్యను పరిష్కరిస్తానని తమకు హామీ ఇచ్చారని యువకులు విలేకరులకు తెలిపారు.

